



# జర్నలిస్ట్ వార్త

TELTEL/2023/87607

తెలుగు దిన పత్రిక

అనుక్షణం ప్రజల పక్షం...








సంపుటి - 1 సంచిక - 326 బుధవారం 1 జనవరి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -6 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


## తీర్పు ఇచ్చే వరకు కెటిఆర్‌ను

# అరెస్ట్ చేయొద్దు

**ఫార్ములా-ఈ రేసు కేసులో ముగిసిన విచారణ మధ్యంతర ఉత్తర్వులను పొడిగించిన హైకోర్టు**



హైదరాబాద్, డిసెంబర్ 31(జర్నలిస్ట్ వార్త): ఫార్ములా–ఈ రేసు వ్యవహారంపై ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ ముగిసింది. తీర్పు ఇచ్చే వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దని ఆదేశిస్తూ.. మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు పొడిగించింది. కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై గత విచారణ సందర్భంగా .. ఈనెల 30 వరకు అరెస్టు చేయొద్దని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. కేటీఆర్‌పై ఏసీబీ నమోదు చేసిన కేసులో దర్యాప్తు కొనసాగించవచ్చని స్పష్టం చేసింది. పది రోజుల్లో కౌంటరు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను ధర్మాసనం ఈనెల 27కి వాయిదా వేసింది. ఆ తర్వాత విచారణ 31కి వాయిదా పడింది. తాజాగా ఇరు వైపులా వాదనలు ముగియగా.. కేటీఆర్ పిటిషన్‌పై తీర్పును రిజర్వు చేసింది. తీర్పు ఇచ్చే వరకు అరెస్టు చేయొద్దని మధ్యంతర ఉత్తర్వులు పొడిగించింది. ఏసీబీ తరఫున అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఫార్ములా - ఈ రేసు వ్యవహారంలో ఒప్పందం జరగకముందే **మిగతాది 2లో...**

## 4న తెలంగాణ

# కేబినేట్ భేటీ



**రైతు భరోసా, పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులపై చర్చ**

**యాదగిరిగుట్ట బోర్డు నియామకంపైనా చర్చకు అవకాశం**

**సిఎం రేవంత్ అధ్యక్షతన సచివాలయంలో భేటీ**

హైదరాబాద్, డిసెంబర్ 31(జర్నలిస్ట్ వార్త): తెలంగాణరాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జనవరి 4న సాయంత్రం 4గంటలకు సచివాలయంలో జరగనుంది. రైతు భరోసా, భూమిలేని పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులు, టూరిజం పాలసీపై చర్చించే అవకాశముంది. సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశముంది. కొత్త రేషన్ కార్డులకు ఆదాయ పరిమితి, దరఖాస్తుల స్వీకరణపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లబ్దిదారులకు సబ్సిడీ రేట్లతో ఇసుక, సిమెంట్, స్టీల్ సరఫరా చేయాలన్న ప్రతిపాదనపై కేబినెట్ చర్చించనున్నట్లు సమాచారం. విద్యుత్ కమిషన్, బీసీ డెడికేటెడ్ కమిషన్, ఎస్సీ వర్గీకరణ కమిషన్ నివేదికలపై చర్చించే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట దేవాలయానికి తితిదే తరహాలో ప్రత్యేక బోర్డు ఏర్పాటుపై మంత్రిమండలి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట ఆలయానికి 20 మందితో పాలక మండలి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. నూతన టూరిజం పాలసీపై కేబినెట్ ఆమోదముద్ర వేసే అవకాశం ఉంది. కొత్త టూరిజం పాలసీపై ఇటీవల అసెంబ్లీలోనూ చర్చించారు.

కొత్త ఏడాది కానుకగా తెలంగాణ ప్రభుత్వం పలు హామీల అమలుకు సంబంధించి నిర్ణయం తీసుకోనుంది. అందులో భాగంగా జనవరి 4న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. సెక్రటేరియట్ లో సాయంత్రం 4 గంటలకు ఈ కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. **మిగతాది 2లో...**

## చేసింది చాలు.. ఇక ఆపండి

**ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ పరిధి తేల్చకుండా ఎలా కూల్చివేతలు చేపడతారని నిలదీత**

**ఇది పునరావృతమైతే కమిషనర్‌ను కోర్టుకు పిలవాల్సి వస్తుందని**

**హైకోర్టు హెచ్చరిక**

2లో.






## 200 కొత్త పంచాయతీలు

**అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే వినతుల వెల్లువ గ్రామ పంచాయతీల ఎన్నికల నేపథ్యంలో సర్కార్ కసరత్తు**







# తీర్పు ఇచ్చే వరకు కెటిఆర్‌ను అరెస్ట్ చేయొద్దు

(మొదటి పేజి తరువాయి)

చెల్లింపులు చేశారని ఆయన కోర్టుకు తెలిపారు. బ్రిటన్ పౌండ్ల రూపంలో రూ.46 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. ఈ - కార్ల రేసింగ్ సీజన్ 10 ఒప్పందానికి ముందే నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు చేశారన్నారు. దర్యాప్తు ఏ దశలో ఉందని ఈ సందర్భంగా ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కేసు విచారణ ప్రాథమిక దశలోనే ఉందని.. అన్ని ఆధారాలు బయటపడతాయని ఏజీ తెలిపారు. ఇప్పటికే ఫిర్యాదుదారు దానకిశోర్ వాంగ్మూలం సేకరించినట్లు కోర్టుకు తెలిపారు. నిందితులు అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఏమైనా పిటిషన్లు దాఖలు చేశారా అని న్యాయస్థానం అడిగింది. ఇప్పటివరకు నిందితులు ఎలాంటి పిటిషన్లు దాఖలు చేయలేదని, ఈ కేసులో ఎవరినీ అరెస్టు చేయలేదని ఏజీ తెలిపారు. గవర్నర్ అనుమతి తర్వాతే ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ధర్మాసనానికి ఏజీ తెలిపారు. దానకిశోర్ తరఫున సీనియర్ న్యాయవాది సీపీ మోహన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పురపాలక శాఖ మంత్రి పర్యవేక్షణలోనే ఆ శాఖ అధికారులు విధులు నిర్వహిస్తారన్నారు. రేసింగ్‌కు సంబంధించిన చెల్లింపుల దస్త్రాన్ని అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆమోదించారని కోర్టుకు తెలిపారు. రేసింగ్ వ్యవహారంలో అన్ని రకాల నిబంధనలను ఉల్లంఘించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

# 4న తెలంగాణ కేబినేట్ భేటీ

(మొదటి పేజి తరువాయి)

కేబినెట్ సమావేశంలో కొత్త రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, బీసీ రిజర్వేషన్ లపై డెడికేటెడ్ కమిషన్ నివేదిక, ఎస్సీ వర్గీకరణ, భూమిలేని నిరుపేదలకు రూ.12 వేల సాయం మొదలైన అంశాలపై చర్చించనున్నారు. ఇప్పటికే రైతు భరోసా, భూభారతి, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అసెంబ్లీలో చర్చించిన విషయం తెలిసిందే. సంక్రాతి కానుకగా కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. అందులో భాగంగా ఇటీవల ఉపముఖ్యంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన సబ్ కేబినెట్ భేటీ జరిగింది. కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, భూభారతి, నిరుపేదలకు 12 వేల ఆర్థిక సాయం తదితర అంశాలపై ఉపసంఘం సమావేశంలో చర్చించారు. మంత్రి వర్గ ఉపసంఘంలో చర్చించిన అంశాలను కేబినెట్ కు సిఫారసు చేశారు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. సబ్ కేబినెట్ లో చర్చించిన అంశాలను అభిప్రా యాలను జనవరి 4న జరగబోయే కేబినెట్ పరిగణనలోకి తీసుకోనుంది. ఉపసంఘం సిఫారసుల ఆదారంగా చర్చించి ఈ అంశాలపై నిర్ణయం తీసుకోనున్నారు. కొత్త సంవత్సరం, సంక్రాంతి కానుకగా రాష్ట్ర ప్రజలకు శుభవార్త చెప్పేందుకు మరికొన్ని పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ మొదలుపెట్టింది. జనవరి నాలుగున రాష్ట్ర ప్రజలకు దీనిపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన జారీ చేయనుంది .

# చేసింది చాలు.. ఇక ఆపండి



హైదరాబాద్: డిసెంబర్ 31(జర్నలిస్ట్ వార్త): కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ రంగనా థ్‌పై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇప్పటి వరకు చేసింది చాలు.. ఇక ఆపండంటూ సీరియస్ వార్నింగ్ ఇచ్చింది. ఖాజాగూడా చెరువులో హైడ్రా కూల్చివేతలపై అంశంపై హైకోర్టులో మంగళవారం నాడు విచార ణ జరిగింది. ఈ సందర్భంగా వాదనలు విన్న న్యాయమూర్తి హైడ్రా తీరు పై కన్నెర్ర జేశారు. కూల్చివేతలు చేపట్టిన భూమి ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉ న్నట్లు ఎలా చెబుతున్నారని న్యాయస్థానం ప్రశ్నించింది. ఆధారాలు ఉ న్నాయా? అని హైడ్రాను నిలదీసింది, పిటిషనర్ వద్ద అన్ని డాక్యు మెంట్స్ ఉన్నాయి కదా? అని హైడ్రాను ప్రశ్నించింది కోర్టు. ఎఫ్‌టీఎల్, బ ఫర్ జోన్ పరిధి తేల్చకుండా కూల్చివేతలు ఎలా చేపడతారని నిలదీసింది.వెంటనే కమిషనర్‌కు చెప్పి కూల్చివేతలు ఆపివేయాలని న్యాయమూర్తి ఆదేశించారు. లేదంటే తాము ఎలా డీల్ చేయాలో అలా డీల్ చేస్తామని తీవ్ర స్వరంతో హెచ్చరికలు జారీ చేశారు. ఇలాంటివి పునరావృతం అయితే కమిషనర్ రంగనాథ్‌పై సీరియస్ యాక్షన్ తీసుకోవాల్సి ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు . ఇదే సమయంలో పిటిషనర్‌కు కూడా కీలక ఆదేశాలిచ్చింది హైకోర్టు ధర్మాసనం. పిటిషనర్ కూడా జీహెచ్ఎంసీ పర్మిషన్ లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని అన్నారు. పిటిషనర్ వేసిన తాత్కాలిక ఫెన్సింగ్ కూడా 24 గంటల్లో పిటిషనరే తొలగించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# అన్నపూర్ణ నా తెలంగాణలో బువ్వకోసం బిడ్డల ఏడ్పులా..?:కెటిఆర్



హైదరాబాద్: డిసెంబర్ 31(జర్నలిస్ట్ వార్త): అన్నపూర్ణ నా తెలంగాణలో బువ్వకోసం బిడ్డల ఏడ్పులా..? అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. కోటీ 53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిన నా తెలంగాణలో పట్టెడన్నం కోసం పసిబిడ్డల ఆర్తనాదాలా అని పేర్కొన్నారు. దశాబ్దాల కాంగ్రెస్ పాలన మూలంగా ఆకలిచావులు, ఆత్మహత్యలు, వలసలు, అంబలి కేంద్రాలకు నిలయమైన తెలంగాణను పదేళ్ల కెసిఆర్ పాలనలో దేశానికే అన్నపూర్ణగా నిలిపామని తెలిపారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో అన్నమో రామచంద్రా అని ఆకలికేకలా..? అని మండిపడ్డారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో గురుకులాల్లో చదువుకుని ఎవరెస్ట్ శిఖరాలు అధిరోహించి, వందశాతం ఉత్తీర్ణత సాధించి ప్రతిభ చాటిన విద్యార్థులు .. నేడు గుప్పెడన్నం కోసం గుండెలవిసేలా రోదించడమా..సిగ్గు సిగ్గు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది పాలకుల పాపం..విద్యార్థులకు శాపం..జాగో తెలంగాణ జాగో అంటూ కెటిఆర్ ట్వీట్ చేశారు.

# ఇక చరిత్రలోకి జారుకున్న 2024

# కొత్త అడుగుల్లోకి ప్రవేశించిన ప్రపంచం

**నూతన సంవత్సరంలోకి తొలిగా కిరిబాటి దీవులు తరవాత క్రమంలో న్యూజిలాండ్ ప్రవేశం**




డిసెంబర్ 31(జర్నలిస్ట్ వార్త):
ప్రపంచ దేశాలకు కొత్త అధినేతలను తీసుకొచ్చిన 2024 ఇక చరిత్రగా మిగలనుంది.అది అందించిన జ్ఞాపకాలను మదిలో పదిలం చేసుకొని.. కొత్త అడుగులు వేయడానికి ప్రపంచం సిద్ధం అవుతోంది. అయితే మనకంటే ముందే కొన్ని దేశాలు కొత్త ఏడాదిని ఆహ్వానించాయి. పసిఫిక్ మహా సముద్రంలోని కిరిబాటి దీవుల్లోని ప్రజలు అందరికంటే ముందే నూతన సంవత్సరాన్ని స్వాగతించారు. తర్వాత న్యూజిలాండ్‌కు చెందిన చాతమ్ ఐలాండ్స్ 2025లోకి ప్రవేశించింది.
న్యూజిలాండ్ వాసులు కూడా 2025లోకి అడుగుపెట్టారు. భారత్‌లో కాలమానం ప్రకారం సాయంత్రం 4.30 గంటలకు ఆ దేశం కొత్త ఏడాదిని స్వాగతించింది. ఆనందోత్సాహాల మధ్య కివీస్ ప్రజలు నూతన సంవత్సరాన్ని ఆహ్వానించేందుకు సిద్ధమయ్యారు. ఆక్లాండ్ స్కై టవర్ వద్ద న్యూఇయర్ వేడుకలు అట్టహాసంగా మొదలు అయ్యాయి. ఆస్ట్రేలియాలో మనకంటే అయిదున్నర గంటల ముందు నూతన సంవత్సరం మొదలవుతుంది. ఇక సూర్యుడు ఉదయించే దేశంగా పేరున్న జపాన్ కూడా మూడున్నర గంటల ముందే 2025లోకి అడుగుపెడుతుంది. ఇదే సమయానికి దక్షిణ కొరియా, ఉత్తరకొరియా దేశాలు కూడా కొత్త ఏడాదిలోకి ప్రవేశిస్తాయి. భారత్ పొరుగు దేశాలైన భూటాన్, నేపాల్, బంగ్లాదేశ్ మనకంటే 30 నిమిషాల ముందు కొత్త సంవత్సరంలోకి వెళ్తాయి. సమోవాలో నూతన సంవత్సర వేడుకలు ప్రారంభమైన ఎనిమిదిన్నర గంటలకు మనం 2025లోకి అడుగుపెడతాం. అదే సమయానికి భారత్‌తో పాటు శ్రీలంకలోనూ జనవరి ఒకటి వస్తుంది. ఇక మన తర్వాత సుమారు నాలుగున్నర గంటలకు అత్యధికంగా 43 దేశాలు ఒకేసారి కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతాయి. వాటిలో జర్మనీ, నార్వే, ఫ్రాన్స్, ఇటలీ లాంటి ఐరోపా దేశాలతో పాటు కాంగో, అంగోలా, కామెరూన్ లాంటి ఆఫ్రికా దేశాలు ఉన్నాయి. భారత్ తర్వాత అయిదున్నర గంటలకు ఇంగ్లండ్‌లో న్యూఇయర్ మొదలవుతుంది. మనకు జనవరి 1 ఉదయం 10.30 గంటలు అయినప్పుడు అమెరికాలోని న్యూయార్క్ కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతుంది. ఇక కొత్త సంవత్సరం ఆఖరుగా వచ్చే భూభాగాలు అమెరికా పరిధిలోని బేకర్, హోవార్డ్ దీవులు. అయితే ఇక్కడ జనావాసాలు లేకపోవడంతో అమెరికన్ సమోవాను చివరిదిగా పరిగణిస్తారు. రష్యాలో నూతన సంవత్సర వేడుకలను రెండుసార్లు జరుపుకొంటారు. ఆయా దేశాల క్యాలెండర్ల ప్రకారం అక్కడ న్యూఇయర్ వేడుకలు జరుగుతాయి.

# 200 కొత్త పంచాయతీలు

**అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే**
**వినతుల వెల్లువ గ్రామ పంచాయతీల**
**ఎన్నికల నేపథ్యంలో సర్కార్ కసరత్తు**
**350 కనీస జనాభా నిబంధనను**
**మార్చాలని ఒత్తిడి కొత్త, పాత గ్రామ**
**పంచాయతీలకు కలిపి ఎన్నికలు?**




హైదరాబాద్: డిసెంబర్ 31(జర్నలిస్ట్ వార్త): రాష్ట్రంలో కొత్తగా మరో 200 గ్రామ పంచాయతీల ఏర్పాటుకు ప్రభు త్వం ఆలోచన చేస్తోంది. శాసనసభ ఎన్నికలకు ముందు ఆయా ప్రజాప్రతినిధులు స్థానికంగా ఇ చ్చిన హామీ మేరకు ఇప్పుడు ఒత్తిడి పెరుగుతోంది. కొత్త పంచాయతీలను ఏర్పాటు చేయాలని కోరు తూ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిల నుంచి పం చాయతీరాజ్ శాఖకు విజ్ఞప్తి చేస్తున్నారు. తండా లు, గూడెంలు, పెద్ద గ్రామాలకు అనుబంధంగా ఉన్న కొన్ని ఆవాసాలను కొత్తగా పంచాయతీలుగా తీర్చిదిద్దాలని కోరుతున్నారు. ఎన్నికల ప్రచార స మయంలో ఆయా స్థానిక ప్రజల కోరిక మేరకు త ప్పకుండా పంచాయతీ చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు పంచాయతీ సమరానికి సమయం దగ్గర పడడంతో కొత్త పంచాయతీల ఏర్పాటు అంశం తెరమీదకు వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే పం చాయతీరాజ్ చట్ట సవరణ చేసి పలు మార్పులు చేర్పులు చేసింది. కొన్నిచోట్ల పంచాయతీలను ము న్సిపాలిటీల్లో కలిపింది. మరికొన్ని మున్సిపాలిటీల ను నగర పాలక సంస్థలుగా మార్పు చేసింది. దీం తో పాటు చట్టంలో పలు నిబంధనలను కూడా స వరించింది.పంచాయతీల్లో రిజర్వేషన్లు, ఎన్నికలు తదితర అంశాలను ప్రభుత్వం కొలిక్కి తెస్తోంది. ఇదే సమయంలో కొత్త పంచాయతీలను కూడా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌ను పరిష్కరించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. పంచాయతీల సంఖ్య పెరిగితే అందుకు అనుగుణంగా కేంద్ర నిధులు పెరుగుతాయని భావిస్తున్నారు. కొత్త పం చాయతీల ఏర్పాటుకు ప్రత్యేక ఆర్డినెన్స్ జారీ చేసి గవర్నర్ ఆమోదముద్ర వేసిన తర్వాత ప్రభుత్వం కొత్త గ్రామ పంచాయతీలకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉంటుంది. అయితే త్వరలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోన్న నేపథ్యంలో పాత పంచాయతీలతో పాటు కొత్తగా ఏర్పాటు అవుతున్న మరో 200 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు ఒకేసారి నిర్వహించేలా అధికారులు యోచిస్తున్నారు. కొత్త పంచాయతీల్లో వార్డులు, ఓటర్ల జాబితా కూడా సిద్ధం చేస్తున్నారు. తాజాగా 200 పంచాయతీలను ఏర్పాటు చేస్తే మొత్తం రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీల సంఖ్య 13,191కు పెరుగుతుంది. కాగా కొత్త పంచాయతీల ఏర్పాటుపై ప్రభుత్వం అధికారికంగా నిర్ణయాన్ని ప్రకటించాల్సి ఉంది.కొత్తగా ఏర్పాటు చేయాలని కోరుతున్న గ్రామపంచాయతీల్లో అత్యధికంగా ఆదిలాబాద్, ఆసిఫాబాద్, ములుగు వంటి ఏజెన్సీ జిల్లాల్లోనే ఉన్నాయని సమాచారం. ఆయా జిల్లాల్లో కొత్త గ్రామ పంచాయతీల ఏర్పాటు కోసం ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీల నుంచి పంచాయతీ రాజ్ శాఖకు విజ్ఞప్తులు రావడంతో ప్రభుత్వం సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తోంది. కొత్త గ్రామ పంచాయతీలపై ఎన్నికలకు ముందు హామీ ఇచ్చామని, ఎలాగైనా ఏర్పాటుచేసి తీరాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రభుత్వంపై డిమాండ్ చేస్తున్నారు. దీంతో అవసరమైన చోట్ల ఇప్పటికే ప్రతిపాదనలను తీసుకున్న పంచాయతీ రాజ్‌శాఖ పరిశీలన తర్వాత జనాభా దూరం తదితర పారామీటర్ల ఆధారంగా సుమారు 200 కొత్త పంచాయతీల ఏర్పాటు చేయాలనే ఆలోచనకు వచ్చింది. అయితే ప్రస్తుతం ఉన్న నిబంధనల మేరకు తక్కువ జనాభా ఉండడంతో చాలా ప్రతిపాదనలను తిరస్కరించి, ఆయా ప్రజాప్రతినిధులకు ఇప్పటికే సమాచారాన్ని ప్రభుత్వం అందించింది.
ఒక గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలంటే కనీసం 350 మంది జనాభా ఉండానే నిబంధన కారణంగా ఇబ్బంది ఎదురవుతోంది. 350 జనాభా నిబంధన చాలా చోట్ల అడ్డంకిగా మారింది. ఈ కనీస జనాభా నిబంధనను మార్చయినా అన్నింటికీ ఒకే చెప్పాలని ప్రభుత్వంపై ప్రజాప్రతినిధులు ఒత్తిడి తీసుకొస్తున్నారు. తాము ప్రతిపాదించిన ఒక్క గ్రామాన్ని కూడా తొలగించవద్దని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఏజెన్సీ ప్రాంతాలు ఆయా గ్రామ పంచాయతీలకు దూరంగా ఉండడం వల్ల పాలనాపరమైన సమస్యలు వస్తున్నాయి. అభివృద్ధి విషయంలో తమను నిర్లక్ష్యం చేస్తున్నారని గూడాలు, తండాల ప్రజలు ఆరోపిస్తున్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు అడిగేందుకు వచ్చిన అభ్యర్థుల ముందు ఇదే డిమాండ్ పెట్టారు. తాము అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేస్తామని అభ్యర్థులు హామీ ఇచ్చారు. ఇప్పుడా హామీ నిలుపుకునే అవకాశం రావడంతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పెట్టారు. ఎన్నికలకు ముందే పంచాయతీలను ఏర్పాటు చేస్తే పార్టీకి కూడా కలిసి వస్తుందని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు చెబుతున్నారు. గూడేలు, తండాలు, అనుబంధ గ్రామాలను కొత్త పంచాయతీలుగా ఏర్పాటు చేస్తే అక్కడి ప్రజలకు దూరభారం కూడా తగ్గుతుంది. కేంద్ర, రాష్ట్రం నుంచి ప్రత్యేక నిధులు కూడా పెరిగి వల్ల అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని చెబుతున్నారు.

# కనీసం జీవితాలు ఇచ్చే పరిస్థితి కూడా లేదు

## డబ్బా కొట్టి అధికారంలోకి వచ్చిన కష్టాలు తెచ్చింది : హరీశ్‌రావు



హైదరాబాద్,డిసెంబర్ 31(జర్నలిస్ట్ వార్త):
పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకే జీతాలు చెల్లించకుండా వారిని పేదరికంలోకి నెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తాం అంటూ డబ్బా కొట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలకులకు ఉద్యోగుల కష్టాలు కనిపించకపోవడం శోచనీయం. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న 6 వేల మంది ఆర్పీలకు ఆరు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నా వారిని ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని దుయ్యబట్టారు. పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకే జీతాలు చెల్లించకుండా వారిని పేదరికంలోకి నెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. జీతాల కోసం ఉద్యోగులు రోడ్డెక్కి నిరసనలు తెలుపుతున్నా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టయినా లేకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. కొత్త సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా అయినా ఆర్పీల పెండింగ్ జీతాలను చెల్లించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కొత్త ఏడాదిలో ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులు వస్తేనే పురోగతి: కేసీఆర్

**ఆ దిశగా ప్రభుత్వాలు కృషి చేయాల్సిన అవసరం ఉందన్న కేసీఆర్**
**2025లో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించిన కేసీఆర్**
**మంచి, చెడులను, కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలని వ్యాఖ్య**



కొత్త ఏడాదిలో ప్రజల జీవితాల్లో గుణాత్మకమైన మార్పులు సాధించడం ద్వారానే పురోగతి సాధ్యమవుతుందని, ఆ దిశగా ప్రభుత్వాలు కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. 2025 కొత్త ఏడాది సందర్భంగా ఆయన తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు చెబుతూ ప్రకటనను విడుదల చేశారు.
అదే సమయంలో పురోగతి దిశగా ప్రభుత్వాలు కృషి చేయాలని సూచించారు. 2025 సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని, సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. కాలప్రవాహంలో వచ్చే మంచి చెడులను, కష్ట సుఖాలను సమానంగా స్వీకరించే స్థితప్రజ్ఞతను అలవర్చుకుంటూ ఆశావహ దృక్పథంతో జీవితాలను చక్కదిద్దుకోవాలన్నారు.

# మల్లన్న పేరుతో అంచనాకు మించిన ఆదాయం



- పిల్లి చిన్నది,, తోకపెద్దది
- టెండర్ల వెనుక నిర్వాహకుల నీలి నీడలు
- ఏళ్ల తరబడి తిష్ట వేసిన అర్ధంకి సోదరులు
- ఆదాయాన్ని లెక్కిస్తే తల తిరిగే పరిస్థితి
- ఆలయ సమీపంలో దర్శనమిస్తున్న పారిశుద్ధ్యం
- ప్రమాదకరంగా కనిపిస్తున్న ట్రాన్స్ఫార్మర్లు
- జాతరకు సరిగ్గా 12 రోజుల సమయమే ఉంది
- ఇప్పటివరకు సమీక్ష సమావేశం నిర్వహించిన సందర్భం లేదు
- దేవాలయ కమిటీ ఎన్నిక ఊసే లేదు
- పూర్తిస్థాయిలో అధికారుల చేతుల్లో పగ్గాలు
- అందని ద్రాక్షగా మిగిలిన భక్తుల సౌకర్యాలు
- గత సంవత్సరంలో పది లక్షల మంది భక్తుల హాజరు
- ప్రస్తుతం ఏర్పాటు చేసే సౌకర్యాలకు ఎంతమంది వస్తారో?



**ఐనవోలు/డిసెంబర్ 31,(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్రంలో పేరుగాంచిన దేవాలయాల్లో ఒకటైన ఐనవోలు మల్లన్న జాతర సమయం దగ్గర పడుతుంది. ఇప్పటివరకు దేవాలయం వద్ద సమీక్ష సమావేశం నిర్వహించిన దాఖలాలు లేవు. ఆలయ కమిటీని నిర్ధారించిన సందర్భం లేదు. ధర్మకర్తల మండలి లేకపోవడంతో పూర్తిస్థాయిలో నాయకత్వం అధికారుల చేతిలోకి వెళ్ళింది. సంవత్సరాల తరబడి ఇప్పటివరకు భక్తులను ఉత్సాహపరిచే విధంగా వేడుకల్లో ఎలాంటి నూతన కార్యచరణ రూపొందించిన సందర్భాలు లేవని వాదన వినిపిస్తుంది. మౌలిక వసతుల కల్పనపై నిర్లక్ష్య ధోరణి కనిపిస్తోంది. పారిశుద్ధ్యం ఎక్కడికక్కడ దర్శనమిస్తుంది. ప్రమాదకరమైన సందర్భం ఏమిటంటే గత కార్యనిర్వహణాధికారి కార్యాలయం ప్రక్కనే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ప్రమాదకరంగా కనిపిస్తున్నాయి. ప్రతిసారి ఆచోట ఏదైనా అనివార్య సంఘటనలు సంభవించే అవకాశం ఉందని భక్తులు భయపడుతూ ఉంటారు. ఇలా ఇన్ని రకాల సమస్యలు ఉండగా జాతర పనులు దాదాపుగా పూర్తికావచ్చాయని ఆలయ నిర్వాహకులు చెబుతున్నారు. సరిగ్గా చెప్పాలంటే జాతరకు మరో 12 రోజుల గడువు మాత్రమే ఉందని చెప్పాలి. 13 14 15 తేదీలలో స్వామివారి కల్యాణ మహోత్సవ వేడుకలు మూడు రోజులపాటు ఘనంగా నిర్వహిస్తారు. ఈ వేడుకలు వీక్షించడానికి, స్వామి వారి దర్శనార్థమై తెలంగాణ రాష్ట్రంతో పాటు ఇతరత్రా రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారి కృపకు పాత్రులు అవుతారు. దేవాలయ కార్య నిర్వహణ అధికారి తెలిపిన వివరాల ప్రకారం గత సంవత్సరం స్వామివారి దర్శనార్థమై దాదాపు 10 లక్షల మంది భక్తులు జాతర మహోత్సవానికి హాజరైనట్లు తెలిపారు. జనవరి మాసం నుంచి మూడు నెలల పాటు నిర్వహించే తదితర వేడుకలకు భక్తులు నిరంతరం రవాణా చేస్తూనే ఉంటారు. వచ్చినవారు స్వామి వారిపై భక్తితో హుండీలలో కానుకలు అధిక మొత్తంలో చెల్లిస్తారు. ప్రతి సంవత్సరం నిర్వహించే వేడుకలలో భాగంగా హుండీల ద్వారా లెక్కిస్తే కోట్ల రూపాయల ఆదాయం రావడంతో స్వామివారికి సమర్పిస్తున్నారు సరే, అర్చకుని సంగతేంటి? అన్న చందంగా దేవాలయ అర్ధంకి సోదరులు తయారైనారు. స్వామి వారిపై భక్తితో వేసిన కానుకలు ఎండోమెంట్ ఆధీనంలోకి ఆదాయం వెళుతుంది. వచ్చి పోయే భక్తులందరికీ అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న నిర్వాహకులకు కానుకలు అందడం లేదనే నెపంతో కొంతమందిని బినామీలుగా తయారు చేసుకుని, భక్తుల వద్ద మల్లన్న స్వామికి వచ్చే ఆదాయానికి మించిన ఆదాయాన్ని సమకూర్చుకుని పంచేసుకుంటున్నారన్న ఆరోపణలు ఆలయ సమీపంలో వినిపిస్తున్నాయి. టెండర్ల రూపంలో కళ్యాణ కట్ట, కొబ్బరికాయల వ్యాపారం, కొబ్బరి ముక్కల టెండర్, ఒడిబియ్యం, శేష వస్త్రాలు ఇలా టెండర్లు వేసి, బినామీలను తయారు చేసుకుంటున్నారని సంకేతాలు వినిపిస్తున్నాయి. వీటి స్థానంలో ఎవరైతే నిర్వాహకులు కూర్చుంటారో దేవాలయం నుంచి ఇచ్చిన రసీదుతో పాటు వారు చెప్పినంత అదనపు ఆదాయాన్ని చెల్లిస్తే తప్ప పనులు జరిగే ప్రసక్తి, మొక్కులు చెల్లించుకునే అవకాశం ఉండదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి పరిస్థితులపై అనేకమార్లు స్థానికులతో పాటు జాతర కోసం వచ్చిన భక్తులు సైతం కార్యనిర్వాహణాధికారితో పాటు మరికొంతమంది ఆలయ సిబ్బందితో చెప్పినప్పటికీ ప్రయోజనం లేకపోయిందన్న వాదన వ్యక్తమౌతుంది. అందుకు





నిదర్శనంగా గత ఏడు సంవత్సరాలుగా దేవాలయ కార్య నిర్వహణ అధికారిగా ఇన్చార్జి బాధ్యతలు చేపట్టిన అద్దంకి నాగేశ్వర్ రావు ఒక్కరిపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేకపోయాయి. చూస్తుంటే అధిక వసూలు చేసే వారితో దేవాలయ నిర్వాహకులకు అంతర్గత సంబంధాలు ఉన్నాయని అనుమానాలు వినిపిస్తున్నాయి. ఆ లెక్క ప్రకారం వారికి వచ్చే అధిక ఆదాయాన్ని లెక్కించినట్లయితే తల తిరిగే పరిస్థితి కనిపిస్తోంది. జాతర సమీపంలో హోటల్లు, కిరాణం షాపులు సంవత్సరానికి ఒకసారి అద్దె చెల్లిస్తూ ఉంటారు. చెల్లించిన ప్రతి వ్యాపారస్తులు దేవాలయానికి చెందిన అద్దెతోపాటు నిర్వాహకులకు మరో రూపంలో ఆదాయాన్ని చెల్లించాల్సి ఉంటుందని తెలుస్తోంది. అలా చెల్లించిన వారంతా అధిక ఆర్థిక భారాన్ని భక్తులపైనే చూపెడుతుంటారు. టెండర్ల విషయానికొస్తే తలనీలాలు (కళ్యాణకట్ట) 9,03,500 రూపాయలు టెండర్ వేశారు. మొక్కు తీర్చుకోవడానికి భక్తులు వెంట్రుకలు ఇవ్వాలంటే రూల్ ప్రకారం ఏర్పాటు చేసిన కౌంటర్ వద్ద 25 రూపాయలు మాత్రమే చెల్లించి రసీదు తీసుకోవాలి. తీసుకున్న రసీదు కళ్యాణ కట్ట వద్ద ఇచ్చి ఎలాంటి ఖర్చులు లేకుండా తలనీలాలు సమర్పించుకుని తిరిగి వెళ్ళాలి. గత కొన్ని సంవత్సరాలుగా అక్కడ జరిగే తతంగం వేరేలా ఉంది. కౌంటర్ వద్ద తీసుకోబడిన రసీదు ఇవ్వడంతో పాటు ఒక్కొక్క తలకి 100 నుంచి 200 రూపాయలు అదనపు వసూలు చేస్తున్నారు. ఈవో చెప్పిన ప్రకారం పోయిన జాతరకు 10 లక్షల మంది భక్తులు హాజరైతే అందులో తల వెంట్రుకలు సమర్పించిన వారు ఒక్క 5 లక్షల మంది మాత్రమే లెక్కేసుకున్న అంచనాకు మించిన ఆదాయం అనధికారికంగా వసూలు చేసే వారికి వర్తిస్తుందనిపిస్తోంది. ఇలాంటి పరిస్థితులపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే తప్ప, ఆలయ నిర్వాహకులు అటువైపు చూసే ప్రసక్తి ఉండదు. అక్కడికి వెళ్లిన ఏమీ ప్రయోజనం కనిపించదు. కేవలం వారిపై రిపోర్ట్ చేస్తామని ఫిర్యాదుదారులతో ఆలయ నిర్వాహకులు నచ్చజెప్పే ప్రయత్నాలు చేస్తారు తప్ప అక్కడ జరిగేది ఏమీ ఉండదు. ఇకపోతే టెండర్ల విషయానికి వస్తే 2024 - 2025 సంవత్సరానికి గాను వేసిన టెండర్లు కొబ్బరి ముక్కలకు 3 లక్షల 86 వేల రూపాయలకు టెండర్ వేశారు. కొట్టిన కొబ్బరికాయలో ఒక ముక్క భక్తునికి, మరో ముక్క ప్రక్కన పెడితే ఆ మొక్కలపై వచ్చే ఆదాయం లక్షల్లో చూపిస్తుంది. మరో టెండర్ ఒడి బియ్యం 4 లక్షల 12 వేల 116 రూపాయల టెండర్ వేశారు. శేష వస్త్రాలు 6 లక్షల 63 వేల 16 రూపాయలకు టెండర్ వేశారు. 8 సార్లు కొబ్బరికాయల టెండర్ విరమించుకున్న తర్వాత మంగళవారం టెండర్ పూర్తి చేశారు. పోయిన సంవత్సరం కంటే దాదాపు 10 లక్షల వరకు ఆదాయం తగ్గిందని చెప్పాలి. పోయిన సంవత్సరం 30 లక్షల 11 వేల 522 రూపాయలకు టెండర్ వేశారు. 24 - 25 సంవత్సరానికి గాను 20 లక్షల 25 వేల రూపాయలకు మాత్రమే వేలం వేశారు. మొత్తం కలిపి సుమారు 43 లక్షల 89 వేల 632 రూపాయల ఆదాయం మల్లన్న దేవాలయానికి సమకూరింది. గతంలో 2023 - 24 సంవత్సరంలో ఇదే టెండర్లపై సుమారు 52 లక్షల 42 వేల 250 రూపాయలకు టెండర్లు పూర్తి చేశారు. ఇలా 40, 50 లక్షల రూపాయలు కేవలం భక్తుల వద్ద వచ్చే ఆదాయమని ఆలయ నిర్వాహకులు చూపెడుతున్నారు. దీంట్లో తెలియని విశేషమేమిటంటే ఈ టెండర్ల వెనకాల ఆలయ నిర్వాహకులే ఉన్నారని అనుమానాలు ప్రచారంలో ఉన్నాయి. దేవాలయం రసీదు ప్రకారం వచ్చిన ఆదాయాన్ని మాత్రమే మల్లన్న ఖాతాలో జమ చేస్తుంటారు. అదనంగా వచ్చిన ఆదాయం ఓ సామెత ప్రకారం పిల్లి చిన్నది, తోక పెద్దది అన్న చందంగా తక్కువ ఆదాయం మల్లన్నకు, ఎక్కువ ఆదాయం నిర్వాహకులకు అన్న చందంగా భక్తుల సొమ్ము దోపిడి పాలవుతుందని ఆలయ సమీపంలో చర్చ సాగుతోంది.













# క్రీడా రంగానికి హనుమకొండ కేంద్రంగా నిలుస్తుంది..!

- మౌళిక వసతులు, అభివృద్ధి కోసం కృషి చేస్తా
- క్రీడాకారులు ఉత్తమ ప్రతిభను కనబరచాలి
- జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు తీసుకురావాలి
- జెఎన్ఎస్ స్టేడియంలో క్రీడలు ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి









హనుమకొండ/డిసెంబర్ 31,(జర్నలిస్ట్ వార్త):
క్రీడా రంగానికి హనుమకొండలో అన్ని విధాలుగా సౌకర్యాలు ఉన్నాయని, క్రీడా కేంద్రంగా హనుమకొండ అభివృద్ధి చెందుతుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ జెఎన్ఎస్ స్టేడియంలో జరుగుతున్న అథ్లెటిక్స్ టోర్నమెంట్ కు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా స్టేడియంలో జరుగుతున్న బాలిక, బాలుర 1500 మీటర్ల పరుగుల పందెం, లాంగ్ జంప్ క్రీడాలను జెండా ఊపి ప్రారంభించారు. క్రీడా రంగం అభివృద్ధి కొరకు స్థానిక ఎమ్మెల్యేగా అన్ని సహాయ సహకారాలు అందిస్తూ, కృషి చేస్తానని తెలిపారు. క్రీడా పోటిల్లో క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ చూపించి, జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ చైర్మన్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావు, జిల్లా క్రీడాశాఖ అధికారి అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్, నాయిని లక్ష్మారెడ్డి, స్థానిక నాయకులు, క్రీడా కారులు, కోచ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజల సుభిక్షమే ప్రజాప్రభుత్వ సంకల్పం

- అభివృద్ధి, సంక్షేమం కొత్త సంవత్సరంలో మరింత వేగవంతం
- హనుమకొండ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు
- పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



హనుమకొండ/డిసెంబర్ 31,(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ సంకల్పమని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. అందుకు అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తూ విజయవంతం అయ్యిందని ఆయన కొనియాడారు. నేడు నూతన సంవత్సరం సందర్భంగా హనుమకొండ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర సందర్భంగా ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆనందంగా జీవిస్తారని ఆశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు పరిచిన చరిత్ర ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ఎప్పటి కప్పుడు ప్రజల ఆకాంక్షలకు తగిన ప్రణాళికలు రూపొందించి, సుభిక్షమైన పాలనను అందించి, కొత్త వరవడిని సృష్టించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. అదే వరవడితో నూతన సంవత్సరంలోనూ సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో రంగరించి, ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టేలా నిర్ణయాలు ఉంటాయన్నారు. అదే సమయంలో ప్రజలు నూతన సంవత్సరంలో తీసుకోబోయే నిర్ణయాలు వారి వారి అభ్యున్నతికి దోహదపడాలని ఆకాంక్షించారు.

# చిల్లాపురం బ్రహ్మంగారి ఆలయంలో ఇరుముడి మహోత్సవం



నల్లగొండ /డిసెంబర్ 31 (జర్నలిస్ట్ వార్త): ఇరుముడి మహోత్సవాన్ని మంగళవారం చిల్లాపురం గ్రామం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. బ్రహ్మంగారి మాలాదరణ స్వాములు బంటు సైదులు, గురు స్వామి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి బ్రహ్మంగారి ఇరుముడి కట్టుకొని కందిమల్లయ్య పల్లె లో వెలసిన ఆ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి సన్నిధికి బయలుదేరారు ఈ కార్యక్రమంలో స్వాములు దొరేపల్లి సుధాకర్, మచ్చ జానీ, జవాజి సైదులు, అంజయ్య, మల్లోజు ఆదిచారి, సుబ్రహ్మణ్య చారి, మోదాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఉత్సాహం కొనసాగాలి

## -అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

## -ఎస్సై డి హరిత




కల్లూరు /డిసెంబర్ 31(జర్నలిస్ట్ వార్త)
జర్నలిస్ట్ వార్త ద్వారా కల్లూరు మండల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేస్తు ప్రజలకు కొత్త ఏడాది,కొత్త ఆశలు,కొత్త కోరికలు,కొత్త లక్ష్యాలు,కొత్త ఆశయాలు,కొత్త నిర్ణయాలు, కొత్త ఉత్సాహంతో కలకాలం ఉండాలని కోరుకుంటున్నట్లు కల్లూరు ఎస్సై డి హరిత పేర్కొన్నారు.కల్లూరు మండల ప్రజలకు 2025 నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఇంటింటా ఆనందాలు,ప్రతీ కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

# విజ్ఞాన్ పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు










బోథ్ /డిసెంబర్31(జర్నలిస్ట్ వార్త):
విజ్ఞాన్ పాఠశాలలో మంగళవారం నూతన సంవత్సర వేడుకలను విద్యార్థుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి బాయ్ బాయ్ 2024 వెల్కమ్ 2025 అంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ శైలజా మాట్లాడుతూ నూతన సంవత్సరం అంటే కేవలం క్యాలెండర్‌లో ఒక పేజీ మారడం కాదు. ఇది కొత్త ఆశలకు, కొత్త ప్రారంభాలకు, కొత్త అనుభవాలకు నాంది అని అన్నారు. కొత్త సంవత్సరంలో విద్యార్థులు మరింత కొత్త నైపున్యాలను నేర్చుకోవాలని సూచించారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా పిల్లలకు ఉత్సాహాన్ని నింపడానికి అనేక రకాల కార్యక్రమాలను నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులు నృత్యాలు, పాటలతో అలరించారు. వివిధ రకాల ఆటలతో విద్యార్థులు సరదాగా గడిపారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ పురుషోత్తం రెడ్డి ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

# హాండ్ బాల్ పోటీలు సిల్వర్ మెడల్ సాధించిన గురుకుల విద్యార్థులు



రాయపర్తి/డిసెంబర్ 31(జర్నలిస్ట్ వార్త): మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల లో చదువుతున్న విద్యార్థులు కీర్తన ,ప్రసన్న,రిషిత,శృతి, వైష్ణవి తేజ, సంధ్య,సుమ లు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సీఎం కప్ లో స్టేట్ లెవెల్ హాండ్ బాల్ పోటీలో సిల్వర్ మెడల్ సాధించినట్లు మంగళవారం ప్రిన్సిపల్ సరిత తెలిపారు. ఈ సందర్భంగా కోచ్ సరస్వతి, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ లీలా, పిడి కలమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






# ఎమ్మెల్యే దొంతి సొంత గ్రామం లో బాహాబాహి

## -విలీనం వద్దంటూ తండావాసులు -చేయాల్సిందే అంటూ కాంగ్రెస్ నాయకులు

## కాంగ్రెస్ నాయకుల పట్టుతో విలీనం జరిగేనా...? -గట్టిగానే పోరాడుతున్న తండావాసులు

## -ఆనాడు అలా ఇప్పుడు ఇలా చర్చనీయాంశంగా కాంగ్రెస్ నాయకుల తీరు ...?

చెన్నారావుపేట /డిసెంబర్ 31(జర్నలిస్ట్ వార్త):
ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సొంత గ్రామమైన అమీనాబాద్ గ్రామపంచాయతీలో తండా విలీనం లేదంటూ అధికారులతో బహాబాహికి దిగిన బి ఆర్ ఎస్ .విలీనం చేసి అభివృద్ధి చేయాలంటూ కాంగ్రెస్. ఊరి సమస్య కాస్త పార్టీల సమస్యగా మారిపోయిన సంఘటన
చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామంలో విలీనమై ఉన్న పత్తి నాయక్ తండాని గత ప్రభుత్వం తండాలను గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దుతాం అన్న హామీలో భాగంగా అమీనాబాద్ లో గ్రామ పంచాయితీ లో వున్నపత్తి నాయక్ తండాని స్వతంత్ర గ్రామపంచాయతీగా చేయడం జరిగింది. అయితే మంగళవారం అధికారులు గ్రామసభ ఏర్పాటుచేసి అమీనాబాద్ గ్రామపంచాయతీలో పత్తి నాయక్ తండాను మళ్ళీ విలీనం చేసే విధంగా తీర్మానం చేస్తున్న క్రమంలో బి ఆర్ఎస్ కు సంబంధించిన కొందరు తండావాసులు విలీన ప్రక్రియకు వ్యతిరేక నినాదాలతో, పాటు అధికారుల పైకి బాహ్ బహి దిగారు. తండాను గ్రామపంచాయతీ గానే ఉంచాలని అంటే అధికారులు , పత్తి నాయక్ తండాకు చెందిన కొంతమంది నాయకులు మాత్రం గత



ప్రభుత్వంలో తండా అభివృద్ధికి నోచుకోలేదని ఈ ప్రభుత్వంలోనైనా అమీనాబాద్ గ్రామంలో కలిస్తే అభివృద్ధి జరుగుతుందని మా గ్రామాన్ని విలీనం చేయాలంటూ గ్రామ వాసులే కలెక్టర్ కి అర్జీ పెట్టడంతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అధికారులు, తండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు చెప్పుకొచ్చారు, విలీన ప్రక్రియ ఏం జరుగుతుందో వేచి చూడాలి. ఇది ఇంత ఇలా ఉంటే ఏర్పాటు ప్రక్రియ జరిగినప్పుడు మాత్రం బి ఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ నాయకుల ఎక్కువ పత్తి నాయక్ తండ గ్రామపంచాయతీగా ఏర్పడడానికి కృషి చేశారని. తీర్మాన కాగితాలు, గ్రామ సభలు జరిగినప్పుడు సమర్ధించి ఇప్పుడు మాత్రం విలీన ప్రక్రియను జరపాలని పట్టుబడుతున్నారంటూ గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు.ఆనాడు అలా ఈనాడు ఇలా అంటూ కాంగ్రెస్ నాయకుల తీరు అర్థం కాక నివ్వర పోతున్న గ్రామస్తులు. ఇసమస్యపై ఎటు దారి తీస్తుందో వేచి చూడాల్సిందే మరి.







## జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

### - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా




వరంగల్/డిసెంబర్ 31,(జర్నలిస్ట్ వార్త): జిల్లా అభివృద్ధిలో భాగంగా 2024 మిగిల్చిన మధురస్మృతుల విజయాలను గుర్తుచేసుకుంటూ, వాటి కోసం కష్టించిన వారందరికీ కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ధన్యవాదాలు తెలిపారు. కొత్త సంవత్సరం 2025 లో, ప్రజలందరికి సుఖ సంతోషాలు కలగాలని, చేపట్టిన పనులన్నీ నిర్విఘ్నంగా విజయవంతం కావాలని, వరంగల్ జిల్లా అభివృద్ధిలో పోటీపడుతూ మరిన్ని విజయాలు సాధించాలని కలెక్టర్ ఆకాక్షించారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన

### మోదాల వెంకటేశ్వర్లు యాదవ్



నలగొండ /డిసెంబర్31 (జర్నలిస్ట్ వార్త): మిర్యాలగూడ మండల చిల్లాపురం గ్రామ ప్రజలకు మంగళవారం బి ఆర్ ఎస్ కోపరేటివ్ డైరెక్టర్ మోదాల చంద్రకళ వెంకటేశ్వర్లు యాదవ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.
బి ఆర్ ఎస్ నాయకులు ఈ నూతన సంవత్సరం మీ అందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆరోగ్యం,సిరి, సంపదలను తీసుకురావాలని మంచి వాతావరణం లో సరికొత్త ఆలోచనతో ఉండాలని తెలిపారు. సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మళ్ళి కంటి బిక్షం, మల్లికంటి సైదులు, జానపాటి శ్రీనివాస్ మాలోతు రవి నాయక్ , కట్టెబోయిన మల్లేష్ యాదవ్ లు చిల్లాపురం గ్రామ ప్రజలందరికీ బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఉమ్మడి ఆదిలాబాద్‌ను వణికిస్తున్న పులులు

### పులల సంచారంతో

### గ్రామీణ ప్రాంతంలో భయాందోళనలు



నిర్మల్, డిసెంబర్ 31(జర్నలిస్ట్ వార్త):నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలంలో చిరుతపులి సంచారం కలకలం సృష్టించింది. మంగళవారం తెల్లవారుజామున మండలంలోని కాల్వ లక్ష్మీనర సింహ స్వామి ఆలయం సమీపంలో నిర్మల్-భైంసా జాతీయ రహదారిపై వాహనదారులకు చిరుతపులి కనిపించింది. దీంతో తమ సెల్‌ఫోన్లలో చిరుతను బంధించారు. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్నాయి. కాగా, చిరుత సంచారంతో సమీపంలోని గ్రామస్థులు భయాందోళనలకు గురవుతున్నారు.
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను పులులు వణికిస్తున్నాయి. కుమ్రంభీం ఆసిఫాబాద్-మంచిర్యాల జిల్లాల సరిహద్దుల్లో గతంలో ఉన్న రెండు పులులు కాస్తా.. 11కు పెరగడంతో ఇదిగో పులి.. అదిగో టైగర్ అన్న హెచ్చరికలతో స్థానికులు జంకుతున్నారు. పులుల భయంతో రోజువారీ పనులకు వెళ్లేందుకు అటవీ సమీప గ్రామాల ప్రజలు భయపడుతున్నారు. తాజాగా ఎర్రగుంట గ్రామశివారులో అటవీ అధికారులు పులి కదలికలను గుర్తించారు. మంచిర్యాల జిల్లా ముల్కల్లబీట్ పరిధిలోనూ మరో ఆడపులి సంచారాన్ని కనిపెట్టారు. ఇక్కడే మరో ఆడపులి ట్రాప్‌కెమెరాకు చిక్కింది. ఇదే ఏరియాలో మరో మగపులి సంచరిస్తున్నట్టు అధికారులు పేర్కొన్నారు. మందమర్రి, అందుగులపేట, తాండూరు మండలం నీలాయిపల్లి సమీపంలో పులి సంచారం కలకలం రేపుతోంది. బొంబాయిగూడ గ్రామ శివారులోని ఉచ్చమల్లవాగుతోపాటు సమీప పంటచేలల్లో మేకలకాపరులు పులి పాదముద్రలను చూసినట్టు తెలిపారు. పులల సంచారంతో అలర్ట్ అయిన అటవీశాఖ అధికారులు గ్రామాల్లో చాటింపు వేయిస్తూ అప్రమత్తం చేస్తున్నారు. జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

## తల్లాడ మండల ప్రజలందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు

### తెలియజేస్తున్న జక్కంపూడి కిషోర్




తల్లాడ/జనవరి1(జర్నలిస్ట్ వార్త): తల్లాడ మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం జక్కంపూడి కిషోర్, తెలిపారు. ఈ సందర్భంగా ప్రజల్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గం తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామం ప్రజలకు సంవత్సరం మీ అందరి జీవితాల్లో సుఖసంతోషాలు,ఆరోగ్యం, శాంతి,సంపదలను తీసుకురావాలి అని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.మీకు,మీ కుటుంబ సభ్యులకు, ప్రతి ఒక్కరికి హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.2025 నూతన సంవత్సరానికి ఆనందంగా, ఉత్సాహంగా, ఉల్లాసంగా, మంచి వాతావరణంలో, సరికొత్త ఆలోచనలతో ఉండాలని ,బిల్లుపాడు కాంగ్రెస్ నాయకులు,కాప సుధాకర్,జక్కంపూడి చంద్రశేఖర రావు, రామ్ అప్పారావు, దీవె ల కృష్ణయ్య ,జక్కంపూడి రమేష్ తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామం ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## సఖీ కేంద్రం నిర్మాణంలో ఆటంకం కలగకూడదు

### - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



వరంగల్/డిసెంబర్ 31,(జర్నలిస్ట్ వార్త): వరంగల్ నగరంలోని ఆటోనగర్ రోడ్ ప్రాంతీయ కంటి ఆసుపత్రి సమీపంలో నిర్మిస్తున్న సఖి వన్ స్టాప్ కేంద్ర ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా జిల్లా సంక్షేమ అధికారి, సంబందిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి 100 ఫీట్ల రహదారి సఖీ భవన



ప్రాంతం గుండా వెళ్ళుతున్న నేపద్యంలో సంబంధించిన మ్యాప్ ను కలెక్టర్ పరిశీలించి, సాధ్యమైతే ఆ మార్గాన్ని ప్రక్కకు మళ్లించి నిర్మాణంలో ఉన్న సఖి కేంద్రానికి, జ్యూవెనైల్ హెూమ్, ఆటంకం కలుగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు ఉన్నత అధికారులకు పంపించుటకు చర్యలు తీసుకోవాలని రోడ్ల భవనాల శాఖ అధికారిని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, సఖి కేంద్రం పరిపాలనాధికారి శ్రీలత, స్థానిక తహశీల్దార్ ఇక్బాల్, ఆర్ అండ్ బి ఏ ఈ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## డ్రమ్స్ సీడర్ తో అధిక దిగుబడులు



రాయపర్తి/డిసెంబర్ 31(జర్నలిస్ట్ వార్త): డ్రమ్ సీడర్ పద్ధతి లో వరి సాగు చేస్తే రైతులు అధిక దిగుబడులు పొందవచ్చని మండల వ్యసాయాధికారి గుమ్మడి వీరభద్రం అన్నారు.మంగళవారం మండలంలోని కాట్రపల్లి గ్రామంలో డ్రమ్ సిడర్ దమ్ము చేసి నేరుగా వరి వితే విధానాన్ని క్షేత్రస్థాయి ప్రదర్శన ద్వారా రైతులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పద్దతి ద్వారా ఒక ఎకరానికి 12 కేజీల విత్తన మోతాదు ,కూలీల కొరత అధిగ మించవచ్చనీ అన్నారు.పంట కొత ముందుగానే వస్తుంది దాని వల్ల రెండవ పంట కూడా 7-10 రోజుల ముందు వితుకోవచ్చని అన్నారు.ఈ పద్దతిలో రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చనీ అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ పసరగొండ మనస్విని, రైతులు కర్దూరి నరేష్, బూడిద రవి తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నల నమ్మకానికి టీజీ సీడ్స్

నలగొండ/ డిసెంబర్ 31 (జర్నలిస్ట్ వార్త):
మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ లో ముడమల్ల బ్రహ్మానంద రెడ్డి వ్యవసాయ పొలం లో వరి ఎదుగుదల గురించి తెలుసుకొనుటకు వెళ్లిన తెలంగాణ విత్తన అభివృద్ధి సంస్థ అధికారిని నసీమా రైతు వరి పొలాన్ని పరిశీలించారు. అనంతర అక్కడే పొలంలో ఉన్న రైతును టీజీ సీడ్స్ వరి మొక్కల ఎదుగుదలను అడగగా రైతు తన పొలంలో గత 20 సంవత్సరాలుగా తెలంగాణ సీడ్స్ నే వాడుతున్నానని టీజీ సీడ్స్ మంచి రకం విత్తనాలను రైతులకు అందిస్తున్నారని బీపీటీ రకం మంచి క్వాలిటీతో



పెరుగుతుంది దిగుబడి బాగా వస్తుంది పిలకశాతం ఎక్కువగా ఉంటుందని రైతులు గమనించాల్సినది ఏమనగా టీజీ సీడ్స్ విత్తన సంస్థ బ్రాండ్ అని రైతులకు కావాల్సిన విత్తనాలు తెలంగాణ సంస్థ నుంచి తీసుకొని మంచి పంటలు పండించి మంచి దిగుబడి తీసుకోవచ్చు అని రైతు అన్నారు.ప్రైవేట్ సీడ్స్ లో చాలా కల్తీ రకాలు వస్తున్నాయన్నారు.

## క్లినికల్ ఏస్టాబ్లిష్ మెంట్ కమిటీ సమావేశం

వరంగల్/డిసెంబర్ 31,(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం క్లినికల్ ఏస్టాబ్లిష్ మెంట్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సాంబశివరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పాల్గొని సమీక్ష




నిర్వహించారు. ఈ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ అనుసరించి, జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల రెన్యువల్, కొత్తగా రిజిస్ట్రేషన్ చెయడమైనది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ నియమ నిబంధనలు పాటిస్తూ నిర్వహించాలని, ప్రైవేటు క్లినిక్స్ యాజమాన్యానికి సూచించాలని, యాక్ట్ ను అతిక్రమించినట్లు అయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ కమిటీ సభ్యులనుద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి రవీందర్, డిఆర్ఓ విజయలక్ష్మి, జిల్లా ఫైర్ ఆఫీసర్ జిడబ్ల్యూఎంసి, శంకర్ లింగం, జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ కె. నాగార్జున రెడ్డి, తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎగుమతులకు అనుకూలమైన పంటలు పండించాలి

## - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

వరంగల్ బ్యూరో/డిసెంబర్ 31,(జర్నలిస్ట్ వార్త): జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం రోజున జిఎం ఇండస్ట్రియల్ సల్మాన్ రాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఎగుమతి ప్రోత్సాహక కమిటీ మీటింగ్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కమిటీ సవేశంలో హైద్రాబాదు నుండి రీజినల్ అధారిటీ డైరెక్టర్ ఆఫ్ జనరల్ ఫారెన్ ట్రెడర్స్ శైలజ, మైక్రో స్మాల్ మీడియం ఎంటర్ప్రైజెస్ డిపార్ట్మెంట్ నుండి శ్రీనివాసరావు, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్పోటర్స్ ఆఫ్ ఆర్గనైజేషన్ నుండి కులకర్ణి లు పాల్గొన్న జూమ్ మీటింగ్ ద్వారా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాతో పాటు చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, కాటన్ సెక్షన్ సెక్రటరీ నాగభూషణ్ , మిరప ఎగుమతి వ్యాపారి సదానందం ఆయా సంబంధిత శాఖల అధికారులు పాల్గొని జిల్లాలో ఫోరెన్ కంట్రీలకు ఎగుమతి చేయుటకు అనువైన పంటల సాగు చేసే విధానాలపై సమీక్షించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎగుమతులకు అనుకూలమైన పంటలు మిరప, కాటన్, మామిడి , తదితర పంటలు పండించుటలో కమిటీలు ఏర్పాటు చేసి, రైతులకు అవగాహన కల్పించుటకు దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా చాంబర్ ఆఫ్ కామర్స్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఎగుమతి చేయుటకు అనువైన పంటలు వేసేందుకు రైతులకు అవగాహన కల్పించి ఎగుమతులను పెంచాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంగీతలక్ష్మి, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజు, నాబార్డ్ డిడి యం రవి, ఎడిటెక్స్ టైల్ తదితరులు పాల్గొన్నారు

# నూతన సంవత్సరంలో ప్రజలు మరిన్ని విజయాలు సాధించాలి

## - విద్యార్థులు బాగా చదువుకొని మంచి ఫలితాలు సాధించాలి
## - అభివృద్ధిలో జిల్లా ప్రజలందరూ సహకారం అందించాలి
## - హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



హనుమకొండ/డిసెంబర్ 31,(జర్నలిస్ట్ వార్త): ఆంగ్ల నూతన సంవత్సరం 2025 ను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ ప్రావిణ్య హనుమకొండ జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలు మరిన్ని విజయాలు సాధించాలని, అన్ని తరగతుల విద్యార్థులు బాగా చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు సుఖ, సంతోషాలతో ఉండాలని, నూతన సంవత్సరంలో మరింత అభివృద్ధి సాధించాలని అన్నారు. రానున్న కొత్త సంవత్సరం 2025 లో హనుమకొండ జిల్లాను ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు అందరి సహకారంతో మరింత ముందుకు తీసుకు వెళ్ళేందుకు కృషి చేస్తానని తెలిపారు. అభివృద్ధిలో జిల్లా ప్రజలందరూ సహకారమందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# పత్తి నాణ్యతలేదని ధరలో కోత

బోథ్ /జనవరి 1(జర్నలిస్ట్ వార్త ):
బోథ్ మండల కేంద్రంలో పత్తి నాణ్యత లేదని మద్దతు ధరలో సీసీఐ అధికారులు కోత విదిస్తున్నారని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో అత్యధికంగా ఏటేటా పత్తి సాగువిస్తీర్ణం పెరుగుతుందని ఈ ఏడాదిలో ఆదిలాబాద్ జిల్లాలో 4 లక్షల 22 వేల పైగా ఎకరాలలో సాగుచేస్తున్నారని, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 10 లక్షల ఎకరాలలో సాగుచేస్తున్నట్లు వ్యవసాయశాఖ ఇచ్చిన రిఫోర్ట్ అన్నారు.



పంట కొనుగోలు ప్రారంభంలో తేమ ఎక్కువగా ఉందని మద్దతు ధరలో కోత పెట్టిన సంగతి అందరికి తెలిసిందే నన్నారు. ప్రస్తుతం పత్తి నాణ్యత లేదంటూ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకంటే ఒక క్వింటాల్ కి ఆదిలాబాద్ లో 50 రూపాయలు, బోథ్ లో 100 రూపాయలను తగ్గిస్తూ సీసీఐ అధికారులు, మార్కెట్ అధికారులకీ లెటర్ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. నూతన సంవత్సరం జనవరి రెండో తారీకు నుండి పత్తి నాణ్యత 8 శతముంటే ఒక క్వింటాల్ కి ధర 7471 రూపాయలకు కొనుగోలు చేస్తామని అనడం తో రైతులకు ఏ పంటలోనైనా ఎప్పుడు చూసిన నష్టపరిచే విధానమే అవలంబిస్తున్న సందర్భం కనిపిస్తోందని తెలిపారు.
పింజా పొడువు మొదటగా 30.5 ఎంఎం ఉండేది కానీ ప్రస్తుతం పింజాపొడువు తగ్గుదల ఉండడంతో ధరలో కోత విదిస్తున్నారని, మొదటగా పత్తి నాణ్యత ఉంటే ధరలో కూడా రిమీనింగ్ బ్యాలెన్స్ కలపాలిపి పత్తి నాణ్యత లేదని ధరలో కూడా వివక్షత చూపిస్తున్నరని మండిపడ్డారు. సీసీఐ అధికారులు ఇప్పటికైనా పత్తి నాణ్యతను బట్టి కొనుగోలు చేసి రైతులకి ధర తగ్గకుండా చూడవలసిన అవసరం ఉందని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో రవి, శుభాస్, బాలాజీ, సుధాకర్, గోపి ధన్సింగ్,తదితరులు పాల్గొన్నారు.
సంగెపు బొర్రన్న రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు నాయకులు తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఆదివాసులను వంచించాయి

## -బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్







బోథ్/ డిసెంబర్31(జర్నలిస్ట్ వార్త):
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన, అభివృద్ధి కార్యక్రమాలు నచ్చి బోథ్ మండలంలోని పలు ఆదివాసి గ్రామాల ప్రజలు గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీలో చేరారు, వీరికి బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ మంగళవారం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కూడా ఆదివాసి గ్రామాలకు బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు ఏమీ చేయలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క ఆదివాసి గ్రామాల ప్రజలు కష్టసుఖాలను తెలుసుకోవడం, వారి ఆచార సంప్రదాయాలను, పల్లెలలో మౌలిక వసతులు కల్పిస్తూ ప్రజా ఆరోగ్యాన్ని కాపాడటానికి చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ వెంటే ప్రజలు ఉంటున్నారన్నారు రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించిన అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో పిప్పలదారి నుండి సుభాష్ బృందం, కొత్తపల్లి, రేండ్లపల్లి గ్రామస్తులు, కేశవ గూడ, జైతు గుడా, పటేన్లు తదితరులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, మాజీ ఎంపిటిసి కురుమ మహేందర్, సీనియర్ నాయకులు శంషుద్దీన్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, బజార్హత్నూర్ మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కానిందే దినేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు ఇక కొత్త హంగులు

(హైదరాబాద్)డిసెంబర్ 31(జర్నలిస్ట్ వార్త):
కార్పొరేట్ స్థాయిలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు శాశ్వత భవనాలు నిర్మిస్తామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పా రు. దశల వారీగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పున ర్ వ్యవస్థీకరణ చేపడతామన్నారు. మంగళవారం హై దరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహా యం రఘురామరెడ్డితో కలిసి హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లా కలెక్టర్లు, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్లతో మంత్రి సమావేశమయ్యారు. సమావేశం లో రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజి జ్యోతి బుద్ధప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. రిజిస్ట్రేషన్ కోసం వచ్చే ప్రజలను గంటల తరబడి వెయిట్ చేసే పరిస్థితి లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో చాలా వరకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు సొంత భవనాలు లేవని, అలాంటి వాటికి త్వరలోనే సొంత భవనాలు నిరిస్తామన్నారు. వాటి కోసం భూములు గుర్తించాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. ప్రజలకు మరింత సమర్థవంతంగా పారదర్శకంగా ప్రభుత్వ సేవలను అందించడానికి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీకరించడం (రీఆర్గనైజేషన్)తో పాటు కార్పోరేట్ స్థాయిలో ఆధునిక సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను సీఎస్ఆర్ నిధులతో నిర్మించబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా వారికి మెరుగైన వసతులు కల్పించడమే ధ్యేయంగా ఈ రెండు అంశాలను ప్రధానంగా దృష్టిలో పెట్టుకుని సబ్- రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ, కొత్త బిల్డింగ్ ల నిర్మాణం ఉండాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ కోసం వచ్చేవారు గంటల తరబడి చెట్ల కింద వేచి చూసే పరిస్థితి లేకుండా రాష్ట్రవ్యాప్తంగా అత్యాధునిక వసతులతో శాశ్వతంగా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను నిర్మిస్తున్నామని ఇందుకు అవసరమైన భూములను గుర్తించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా వాటిలో 37 మాత్రమే సొంత భవనంలో ఉన్నాయని మిగిలినవన్నీ అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయని ఈ పరిస్థితిని మార్చుడానికి అన్ని సబ్- రిజిస్ట్రార్ కార్యాలయాలను కార్పొరేట్ స్థాయిలో ఆధునిక సౌకర్యాలతో దశలవారీగా నిర్మిస్తామన్నారు.



మొదటి దశలో సంగారెడ్డి జిల్లాలో సంగారెడ్డి, పటాన్ చెరువు, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలో మేడ్చల్, కుత్బుల్లాపూర్, ఉప్పల్ లో, రంగారెడ్డి జిల్లాకు సంబంధించి కందుకూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఫోర్త్ సిటీలో, గండిపేట, శేరిలింగంపల్లి, రంగారెడ్డి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ కార్యాలయం, మూడు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ (తాలిమ్) కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం నిర్మిస్తున్నామని ఈ నెలలోనే దీనికి శంకుస్థాపన జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ఒక మోడల్ గా ఉంటుందన్నారు. హైదరాబాద్ జిల్లాకు సంబంధించి బంజారాహిల్స్, ఎస్ఆర్ నగర్, గోల్కొండ మూడు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను షేక్ పేట్ ప్రాంతంలో ఒకేచోట నిర్మించాలని నిర్ణయించామని తెలిపారు. మొదటి దశలో నిర్మించే సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలు కనీసం మూడు ఎకరాల్లో ఉంటుందని పది నుండి పదిహేను వేల స్క్వేర్ ఫీట్లలో భవన నిర్మాణం ఉంటుందని వెయిటింగ్ హాలు, తాగునీటి సదుపాయం, విశాలమైన పార్కింగ్ వంటి వసతులు ప్రధానంగా ఉండేలా డిజైన్ రూపొందించాలని అధికారులకు సూచించారు.

### సబ్- రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ :

ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో సబ్- రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని అధికారులకు సూచించారు. డిమాండ్ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో కొత్త సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు సమర్థవంతమైన సేవలు లభిస్తాయన్నారు. ఇంటి గ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల వల్ల పనితీరు మెరుగుపడడమే కాకుండా పర్యవేక్షణ సులభమవుతుందన్నారు. అవినీతిని కూడా తగ్గించవచ్చని, కార్యాలయాల మధ్య పనిభారం సమానంగా ఉండడంతో పాటు దస్త్రాల ప్రాసెసింగ్ వేగవంతం అవుతుందన్నారు. సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతిని నిర్మూలించేందుకు వీలుగా సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వాడుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణను తక్షణమే రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

# సినీ పరిశ్రమను అనవసర వివాదాల్లోకి లాగొద్దు

**: కేటీఆర్ వ్యాఖ్యలపై దిల్ రాజు రియాక్షన్**
**సినిమా వాళ్లతో సెటిల్ చేసుకున్నాక సీఎం సైలెంట్ అయ్యాడన్న కేటీఆర్**
**సినీ పరిశ్రమకు లేనిపోని రాజకీయాలు ఆపాదించవద్దన్న దిల్ రాజు**
**కేటీఆర్ వ్యాఖ్యలు బాధాకరమని వెల్లడి**



హైదరాబాద్: డిసెంబర్ 31(జర్నలిస్ట్ వార్త):
ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు, ప్రచారం కోసం మాత్రమే సీఎం రేవంత్ రెడ్డి సినిమా వ్యక్తుల గురించి మాట్లాడుతున్నాడని... అయితే సినిమా వాళ్లతో వ్యవహారం సెటిల్ చేసుకున్నాక ఇప్పుడేమీ మాట్లాడడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిన్న వ్యాఖ్యానించడం తెలిసిందే. దీనిపై ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు తీవ్రంగా స్పందించారు. ముఖ్యమంత్రితో సినీ ప్రముఖుల సమావేశంపై కేటీఆర్ వ్యాఖ్యలు బాధాకరమని అన్నారు. చిత్ర పరిశ్రమను అనవసర వివాదాల్లోకి లాగొద్దని స్పష్టం చేశారు. తెలుగు చిత్ర పరిశ్రమకు లేనిపోని రాజకీయాలు అంటగట్టడం సరికాదని అన్నారు. రాజకీయ విమర్శలు, రాజకీయ దాడులు-ప్రతిదాడులకు చిత్ర పరిశ్రమను వాడుకోవద్దని దిల్ రాజు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రితో జరిగిన సమావేశం చాటుమాటు వ్యవహారమేమీ కాదని తెలిపారు. చిత్ర పరిశ్రమ సమస్యలు, బాగోగులపై స్నేహపూర్వకంగా చర్చ సాగిందని వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డితో సమావేశం పట్ల చిత్ర పరిశ్రమ సంతృప్తిగా ఉందని వివరించారు. రాష్ట్రాభివృద్ధిలో చిత్ర పరిశ్రమ భాగస్వామ్యాన్ని ప్రభుత్వం గుర్తించిందని అన్నారు. సామాజిక సంక్షేమం కోసం చిత్ర పరిశ్రమ నుంచి సహకారం కావాలని ముఖ్యమంత్రి కోరారని దిల్ రాజు తెలిపారు.

# భారీగా పెరిగిన మద్యం అమ్మకాలు

హైదరాబాద్: డిసెంబర్ 31(జర్నలిస్ట్ వార్త):
న్యూ ఇయర్ వేళ రాష్ట్రంలో మద్యం అమ్మకాలు భారీగా పెరిగాయి. నిన్న ఒక్కరోజే మద్యం అమ్మకాల ద్వారా రూ. 402 కోట్ల 62 లక్షల ఆదాయం రాష్ట్ర ప్రభుత్వానికి సమకూరింది. డిసెంబర్ 31 నేపథ్యంలో నిన్నటి నుంచే బెవరేజ్ శాఖ నుంచి భారీగా కొనుగోళ్లు జరుగుతున్నాయి. ఇప్పటికే మద్యం దుకాణాలకు భారీగా లిక్కర్ చేరింది. నిన్న 3,82,265 కేసుల లిక్కర్, 3,96,114 కేసుల బీర్ల అమ్మకాలు జరిగాయి. ఇవాళ లిక్కర్ అమ్మకాలు మరింత పెరిగే అవకాశం ఉంది.
డిసెంబర్ 31న వైన్స్ షాపులు సమయ వేళలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అర్ధరాత్రి వరకు వైన్ షాపులు తెరిచి ఉంచేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. అలాగే బార్‌లు, రెస్టారెంట్‌లు కూడా తెల్లవారుజామున 1:00 గంటల వరకు తెరిచి ఉంచేందుకు అనుమతి ఇచ్చింది ప్రభుత్వం. ఈ మార్పులను ధృవీకరిస్తూ ఎక్సైజ్ శాఖ శనివారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.